

గ్రేటర్‌లో ఉష్ణోగ్రతలు సాధారణ స్థాయిని దాటి నమోదవుతున్నాయి. దీంతో పగలు సమయంలో ఎండల తీవ్రత అధికంగా ఉంటూ, సాయంత్రం, రాత్రి వేళలో తేలికపాటి వాన కురుస్తున్నది. శనివారం నగరంలోని పలు చోట్ల తేలికపాటి జల్లులు కురిశాయి. మరో రెండు రోజులు కూడా గ్రేటర్‌లో అక్కడక్కడ వానలు కురిసే అవకాశాలు ఉన్నట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించారు. - సిటీబ్యూరో



నమస్తే తెలంగాణ

# హైదరాబాద్

హైదరాబాద్- మేడ్చల్

I | హైదరాబాద్, ఆదివారం 22 జూన్ 2025 | HYDERABAD


## స్టీల్ షాపులో రూ.48లక్షలు అపహరణ



బేగంపేట్, జూన్ 21: బేగంపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని పాటిగడ్డలో ఉన్న సన్‌స్టీల్ దుకాణంలో భారీ చోరీ జరిగింది. స్టీల్ దుకాణంలోని లాకర్ నుంచి రూ.48లక్షలు అపహరణకు గురైనట్లు దుకాణ యజమాని గిరీశ్ జైన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసుల వివరాల ప్రకారం.. బేగంపేట పాటిగడ్డ లోని సన్ ఐనక్స్ స్టీల్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీకి చెందిన గోడౌన్ ఉంది. గోడౌన్లోనే సంస్థకు చెందిన కార్యాలయాన్ని కూడా నిర్వహిస్తున్నారు. శుక్ర వారం అర్ధరాత్రి. కార్యాలయం క్యాబిన్ కు ఉన్న రేకులను తొలగించిన దొంగలు టేబుల్ సొరుగులో నుంచి రూ.48 లక్షల నగదును దొంగిలించుకుపోయారు. ఉదయాన్నే గుర్తించిన యజమాని గిరీష్ జైన్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. అయితే దుకాణంలో పనిచేసే రాజస్థాన్‌కు చెందిన వ్యక్తే ఈ చోరీకి పాల్పడినట్లు సీసీ కెమెరాల్లో నమోదైందని దుకాణ యజమాని పోలీసులకు చెప్పారు. ఘటనాస్థలాన్ని నార్త్ జోన్ డీసీపీ రశ్మిపెరుమాల్ సందర్శించి చోరీ జరిగిన తీరును పరిశీలించారు.



తల్లిదండ్రులు మందలించారని..

## అక్కాచెల్లెళ్ల బలవన్మరణం

బాలాపూర్‌లో విషాదం

ఇష్టానుసారం తిరగొద్దు.. మంచిగా చదువు కోవాలంటూ.. తల్లిదండ్రులు తమ ఇద్దరు కూతుళ్లకు నచ్చచెప్పారు. అయినా.. వారిలో మార్పు రాకపోవడంతో మందలించారు. తీవ్ర మనస్తాపానికి గురైన ఆ అక్కాచెల్లెళ్లు.. ఇంట్లో ఎవరూ లేని సమయంలో బలవన్మరణానికి పాల్పడ్డారు. ఈ విషాద ఘటన బాలాపూర్ పీఎస్ పరిధిలో చోటుచేసుకున్నది.

›II లో



## నిండాముంచిన ఏవీ ఇన్‌ఫ్రా

రెట్టింపు ఇస్తామని బిచాణా ఎత్తేసిన సంస్థ

భారీ పెట్టుబడి పేరుతో రూ. 50 కోట్ల టోకరా

200 మందిని బురిడీ కొట్టించిన వైనం

మాదాపూర్ నుంచి ఈవోడబ్ల్యూ థాణాకు కేసు బదిలీ ›II లో

## హన్మంత్‌రెడ్డి ఓ బ్లాక్‌మెయిలర్

హైడ్రా బూచి చూపెడుతూ వసూళ్లు

ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌ను విమర్శించే నైతిక హక్కు లేదు


కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్‌ఎస్ శ్రేణుల ఆగ్రహం

›IV లో

# జలుబు.. జ్వరం

## విజృంభిస్తున్న సీజనల్






**జలుబు.. దగ్గు.. జ్వరం.. గొంతు నొప్పి.. ఎవరి నోట విన్నా.. ఇదే మాట.. వాతావరణంలో ఏర్పడిన మార్పులు..వానాకాలం ప్రారంభంతో గ్రేటర్‌లో సీజనల్ వ్యాధులు విజృంభిస్తున్నాయి. దీంతో చిన్నా, పెద్ద తేడా లేకుండా.. ఆసుపత్రులకు రోగులు క్యూ కడుతున్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలు మరింత ఇబ్బందులకు గురవుతున్నారు.**

-సిటీబ్యూరో, జూన్ 21 (నమస్తే తెలంగాణ)

వానా కాలంలో సాధారణంగా గాలిలో తేమ శాతం పెరుగుతున్నది. దీని వల్ల వైరస్‌ల వ్యాప్తికి ఇది అనువైన కాలం. ఈ క్రమంలోనే గ్రేటర్‌లో జలుబు, దగ్గు, జ్వరం, గొంతు నొప్పి తదితర ఫ్లూ లక్షణాలతో రోగులు దవాఖానలకు క్యూ కడుతున్నారు. మూడు నాలుగు రోజులుగా నగరంలో ఎవరిని కదిలించినా.. జలుబు, దగ్గు, గొంతు నొప్పితో బాధపడుతున్నట్లు చెబుతున్నారు. ముఖ్యంగా చిన్నపిల్లల్లో సీజనల్ వ్యాధులు పెరుగుతున్నట్లు వైద్యులు చెబుతున్నారు. జలుబు, దగ్గు, జ్వరం కేసులు పెరుగుతున్నాయి. చిన్నపిల్లలు ఎక్కువగా ఇన్‌ఫెక్షన్స్‌కు గురవడంతో జలుబు, దగ్గు, జ్వరం, వాంతులు, విరేచనాలు వంటి లక్షణాలతో బాధపడే అవకాశాలున్నట్లు వైద్యనిపుణులు హెచ్చరిస్తున్నారు.



### దవాఖానలో పెరుగుతున్న ఓపీ..

వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు రావడం సర్వసాధారణం. ఈ మధ్య కురిసిన వర్షాలతో సీజనల్ కేసులు పెరుగుతున్నాయి. చల్లదనం వల్ల ఎక్కువగా ఫ్లూ కేసులు అంటే జలుబు, జ్వరం వంటి కేసులు వస్తున్నట్లు వైద్యులు చెబుతున్నారు. దీంతో పాటు వైరల్ ఫీవర్ కేసులు కూడా ఎక్కువగా నమోదవుతున్నాయంటున్నారు. దీంతో బస్తీ దవాఖానలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, ఏరియా దవాఖానలు, జిల్లా దవాఖానలతో పాటు ఉస్మానియా, గాంధీ, నల్లకుంట ఫీవర్ హాస్పిటల్స్‌లో రోగుల సంఖ్య పెరుగుతున్నట్లు తెలుస్తున్నది. ఇక చిన్న పిల్లలకు సంబంధించి నిలోఫర్ దవాఖానలో సైతం ఈ లక్షణాలతో కూడిన కేసులు ఎక్కువగా నమోదవుతున్నట్లు దవాఖాన వర్గాలు తెలిపాయి.

### చిన్నా పెద్దా తేడాలేకుండా..

వాతావరణంలో ఏర్పడిన మార్పులతో చిన్నా పెద్దా తేడా లేకుండా జలుబు, దగ్గు, గొంతు నొప్పి, జ్వరం ఒంటి నొప్పులు తదితర ఫ్లూ లక్షణాలతో కూడిన సమస్యలతో రోగులు బాధపడుతున్నారు. ఈ లక్షణాలతో రోగులు ప్రభుత్వ, ప్రైవేటు దవాఖానలకు క్యూ కడుతున్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి

# ఎట్ల కూలుస్తరో చూస్తం

## నిరుపేదల ఇళ్లు కూలుస్తామంటే చూస్తూ ఊరుకోం

బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో న్యాయ పోరాటం చేస్తాం: ఎమ్మెల్యే సబితా

షాహిన్‌నగర్ కుబాకాలనీ హైడ్రా బాధితులకు భరోసా

పహాడీషరీఫ్, జూన్ 21: నిరుపేదలు కష్టపడి కట్టుకున్న ఇళ్లకు సంబంధించి ఒక్క గజం కూడా వదులుకునేది లేదని, వ్యవస్థల పేరుతో ఇష్టారాజ్యంగా ఇండ్లను కూలుస్తామంటే ప్రభుత్వంపై న్యాయం పోరాటం చేస్తామని మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి స్పష్టం చేశారు. శనివారం నియోజకవర్గంలోని షాహిన్‌నగర్‌లో హైడ్రా బాధితులు ఏర్పాటు చేసిన సమావేశానికి హాజరై బాధితులకు భరోసా కల్పించారు. ప్రభుత్వం అనుమతులు మంజూరు చేసిన తర్వాతే కొనుగోళ్లు జరిపి ఇంటి నిర్మాణాలు చేపట్టామని, ప్రాపర్టీ ట్యాక్స్ కూడా కడుతున్నామని.. అయితే ఇప్పుడు హైడ్రా, ఇరిగేషన్ శాఖల పేరుతో ఆయా నిర్మాణాలు అక్రమంటూ కూల్చివేసేందుకు చూస్తున్నాయని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. కుబా కాలనీలో నివసిస్తున్న వారిని ఎర్రకుంట ప్రాంతవాసులుగా గుర్తిస్తూ ఇరిగేషన్ అధికారులు నోటీసులు జారీ చేశారన్నారు. ఇప్పుడు ఎఫ్టీఎల్ పేరుతో తమ నిర్మాణాలను అక్రమం అని చెప్పి కూల్చివేసేందుకు చూస్తున్నారని.. ఈ క్రమంలోనే దాదాపు 200 ఇండ్లకు పైగా హైడ్రా మార్కింగ్ చేసిందని బాధితులు కన్నీటిపర్యంతమయ్యారు.

### బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో పోరాటం చేస్తాం..

ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి మాట్లాడుతూ..నిరుపేదల స్థలాలు, ఇండ్ల విషయంలో బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో పోరాటం చేస్తామన్నారు. మార్కింగ్ వేసినంత మాత్రాన ప్రజలు భయపడవద్దని, అవసరమైతే శాసనసభలో ఈ విషయాన్ని చర్చిస్తామని తెలిపారు. స్థానికుల్లో చాలా మంది ప్రభుత్వం నుంచి మిగతా IVవ పేజీలో

## పంటలు చూసైనా.. రైతు భరోసా ఇవ్వండి

రియల్ బూచి చూపించి.. ఎగ్గొట్టే ప్రయత్నం చేయకండి

కాంగ్రెస్ సర్కారు తీరుపై ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ధ్వజం

క్షేత్రస్థాయిలో పంటల పరిశీలన ›IV లో



ముషీరాబాద్ పీఎస్‌లో ఫిర్యాదు చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

## కేటీఆర్‌పై తప్పుడు ప్రచారం

ముషీరాబాద్ పీఎస్‌లో బీఆర్‌ఎస్ నేతల ఫిర్యాదు

ముషీరాబాద్, జూన్ 21: సోషల్ మీడియాలో నకిలీ అకౌంట్‌లు ఓపెన్ చేసి బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని బీఆర్‌ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు శనివారం ముషీరాబాద్ పోలీస్ స్టేషన్లో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు గెల్లు శ్రీనివాస్ యాదవ్, ముఠా జైసింహ, బీఆర్‌ఎస్ సోషల్ మీడియా ఇన్‌చార్జ్ విష్ణువర్ధన్ రెడ్డి, బీసీ కార్పొరేషన్ మాజీ సభ్యుడు కిషోర్ గౌడ్ ఫిర్యాదు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గజ్జల కాంతం గాంధీభవన్ వేదికగా కేటీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటన్నారు. అలాగే సోషల్ మీడియా వేదికగా కేటీఆర్, బీఆర్‌ఎస్ పార్టీపై తప్పుడు ప్రచారం చేస్తున్న వారిని గుర్తించి జైలుకు పంపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు అభిలాష్, తుంగ బాలు, శ్రీధర్ రెడ్డి, బల్ల శ్రీనివాస్‌రెడ్డి, రాకేష్ కుమార్, దీన్ దయాల్ రెడ్డి, మాధవ్, చిట్టి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## యోగం శరణం గచ్ఛామి

గ్రేటర్‌వ్యాప్తంగా శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. నగరవాసులు పెద్దఎత్తున పాల్గొని ఉత్సాహంగా యోగాసనాలు వేశారు. గచ్చిబౌలి స్టేడియంలో యోగా కార్యక్రమానికి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, మంత్రులు దామోదర రాజనర్సింహ, వాకిటి శ్రీహరి, సీఎస్ రామకృష్ణారావు తదితరులు హాజరయ్యారు. ప్రజలకు యోగా విశిష్టతను వివరించారు.



**కాంగ్రెస్ సర్కారు ఇచ్చిన 'హైడ్రా'షాక్‌లతో నగర రియాల్టీ కోలుకోలేని విధంగా దెబ్బతిన్నది. రియల్ ఎస్టేట్ వ్యాపారుల పరిస్థితి అమ్మబోతే అడవి..కొనబోతే కొరివి అన్న చందంగా మారింది. 'ఆఫర్లు ఉన్నాయి.. అందుకోండి' అంటూ నెత్తినోరు మొత్తుకున్నా.. లాభం లేకుండా పోతున్నది. నగరంలో రియల్ లావాదేవీలు పెరుగుతున్నాయంటూ ప్రభుత్వం ప్రచారం చేసుకుంటున్నా..కుప్పకూలిన రియాల్టీకి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు ఎన్ని ప్రయత్నాలు చేస్తున్నా.. నిట్టనిలువునా కిందకు జారి పడిపోతున్నది. రియల్ ఎస్టేట్ సంస్థలే నేరుగా రంగంలోకి దిగి.. ఫ్యాక్టరీ అవుట్ లెట్ సేల్స్ తరహాలో కస్టమర్లను ఆకట్టుకునే చర్యలు చేపడుతున్నా.. ఆశించిన స్పందన లేకుండాపోయింది.** -సిటీబ్యూరో

నగరంలో హైరైజ్ ప్రాజెక్టును ఓ నిర్మాణ సంస్థ చేపట్టింది. ఇటీవలే ప్రాజెక్టును విక్రయానికి సిద్ధం చేసింది. గతంలో అదే సంస్థ చేపట్టిన ప్రాజెక్టు నిర్మాణంలో ఉండగానే... 60 శాతానికి పైగా ఫ్లాట్లు అమ్ముడుపోవడంతో... ఇక గిరాకీకి ఎలాంటి ఢోకా ఉండదని.. ఇంకో ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టింది. కానీ ఇప్పటివరకు ప్రాజెక్టు పనులు ముమ్మరంగా సాగుతున్నా... కొనుగోలుదారులు ఆ సంస్థ గడప తొక్కడమే మానేశారు. ఇక లాభం లేదని భావించిన సదరు సంస్థ.. విభిన్న రకాల మార్కెటింగ్ ఆఫర్లతో కస్టమర్ల చెంతకు చేరేందుకు ప్రయత్నిస్తున్నది. తాజాగా తక్షణ బుకింగ్‌పై ఏకంగా రూ. లక్ష నగదు పురస్కారాన్ని అందిస్తున్నది.

షాద్‌నగర్ వైపు ఓపెన్ ప్లాట్ లే అవుట్‌ను ఓ నిర్మాణ సంస్థ అందుబాటులోకి తీసుకువచ్చింది. ఇక పనులు 30-40 శాతం మేర పూర్తి కావడంతో... మార్కెటింగ్ అమ్మకాలు మొదలవుతాయని భావించింది. వీకెండ్‌లో వెంచర్ కొనుగోలుదారుల రాకపోకలతో నిండిపోతుందని కలల్లో విహరించింది. ఆరు నెలలు గడిచినా... ఒక్క ప్లాట్ అమ్ముడుపోలేదు. ఆ సంస్థ... ఓపెన్ ప్లాట్ తీసుకుంటే క్లబ్ మెంబర్‌షిప్ ఫ్రీ అంటూ.. ప్రచారం మొదలుపెట్టింది. అయినా కదలిక రాకపోవడంతో 15 శాతం తక్కువ ధరలో ఫార్మ్ హౌస్ నిర్మిస్తామంటూ ఆఫర్‌తో ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నది.


# రియాల్టీ పట్టీ

## సిటీలో తిరోగమనం

కాంగ్రెస్ సర్కారు విధానాలతో వెంటిలేషన్ దశకు..

బుకింగ్‌లపై అనేక ఆఫర్లు .. అయినా స్పందన కరువు

రెండేండ్లలోనే 30-40% మేర తగ్గిన అమ్మకాలు




గడిచిన ఐదారేండ్లుగా నిర్మాణ రంగంలో జరిగిన లావాదేవీలు.. వ్యాపారులనే కాకుండా, కొనుగోలుదారులకు మంచి లాభాలు తెచ్చిపెట్టాయి. కానీ అధికారంలోకి కాంగ్రెస్ వచ్చిన తర్వాత నగరంలో రియల్ క్రయవిక్రయాలు నిట్టనిలువునా కిందికి జారిపడ్డాయి. ఇక రేవంత్ ప్రభుత్వం భయపెట్టడమే లక్ష్యంగా అమలు చేసిన కూల్చివేతలతో రియాల్టీ రంగం వెంటిలేషన్ దశకు చేరుకున్నది. అయితే పరిస్థితిని గమనించి దిద్దుబాటు చర్యలు తీసుకోవాల్సిన యంత్రాంగాన్ని కూడా ప్రభుత్వం పక్కన పెట్టడంతో మార్కెట్‌లో క్రయవిక్రయాలకు అవకాశమే లేకుండా పోయింది.

### ఆఫర్లకు ఆదరణ కరువు...

కొనుగోలుదారులను ఆకట్టుకునేలా నిర్మాణ సంస్థలు ఆఫర్లతో ఊరిస్తున్నాయి. కానీ కొనేందుకు కస్టమర్లు రాకపోవడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. దీనికి గడిచిన ఏడాదిన్నర కాలంగా రియాల్టీపై కలిగిన భయాందోళనల ప్రభావమే కారణమని వ్యాపారులు భావిస్తున్నారు. ముఖ్యంగా శివారు ప్రాంతాల్లో ఉండే ప్రాజెక్టులకైతే పరిస్థితి మరింత దారుణంగా ఉందని, కనీసం సైట్ విజిటింగ్‌లు కూడా జరగడం లేదని వాపోతున్నారు. ఇక కొనుగోలుదారుల కోసం ఫ్రీ అమెనిటీస్, జీఎస్‌టీ రద్దు, రిజిస్ట్రేషన్ చార్జీల్లో రాయితీ వంటి ఆఫర్లతోపాటు, స్పాట్ బుకింగ్ చేసుకునే కస్టమర్లకు రూ. లక్ష నుంచి లక్షన్నర నగదు బహుమతులను మిగతా IVవ పేజీలో

# సమస్యల జాతర!

అడుగడుగునా ఇబ్బందులే.. శాఖల మధ్య సమన్వయలోపం

**సిటీబ్యూరో/చార్మినార్/మెహదీపట్నం/ బేగంపేట, జూన్ 21(నమస్తే తెలంగాణ):**

26 నుంచి బోనాల సందడికి భాగ్యనగరం ముస్తాబవుతున్నది. ఇందుకు సంబంధించిన షెడ్యూల్‌తో పాటు ప్రతీ సంవత్సరం మాదిరిగానే ఈసారి కూడా సప్తమాతృకలు సప్తబంగారు బోనాలకు ఏడు దేవాలయాల్లో బంగారు బోనం సమర్పిస్తామని ఉమ్మడి ఆలయాల కమిటీ తెలిపింది. మహానగరంలో వాడవాడలా బోనాల సందడి నెలకొననున్నది. మొత్తం 300కు పైగా దేవాలయాల్లో బోనాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతుండగా ప్రధానంగా 29 ఆలయాల్లో ఉత్సవ శోభ నెలకొన్నది. అయితే గత సంవత్సరం బోనాల జాతర సమయంలో జరిగిన అపశృతులు పునరావృతం కాకుండా మిగతా IVవ పేజీలో

